RNI No Tel / 2012 /4241

ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..

# హైదరాబాద్ ఎస్టేట్

తెలుగు దిన పత్రిక

THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER

hyderabadestate.co.in

సంపుటి - 13 సంచిక - 386 | 27 బుధవారం మే 2026 | ఎడిటర్: బట్టు లక్ష్మీ నారాయణ | పేజీలు - 6 వెల రూ 5 /--

### ప్రొఫెసర్ నాగేశ్వర్‌ను అరెస్ట్ చేస్తే చంద్రబాబు

## ఇంటిని ముట్టడిస్తాం

### : కవిత హెచ్చరిక



ప్రొఫెసర్ నాగేశ్వర్‌ను అరెస్ట్ చేసేందుకు ఏపీ ప్రభుత్వం ప్రయత్నిస్తే సీఎం చంద్రబాబు ఇంటిని ముట్టడిస్తామని తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత హెచ్చరించారు. ఆమె 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ.. ప్రొఫెసర్ నాగేశ్వర్‌ను జనసేన పార్టీ, ఏపీ పోలీసులు, అక్కడి ప్రభుత్వం కేసుల పేరుతో వేధిస్తున్నాయని మండిపడ్డారు. పార్టీలకు అతీతంగా విశ్లేషణలు చేసే నాగేశ్వర్‌పై ఉద్దేశపూర్వకంగానే అక్రమ కేసులు బనాయించి కుట్రలు చేస్తున్నారని కవిత ఆరోపించారు. తెలంగాణ సమాజం, తెలుగు ప్రజలు గౌరవించే ఒక మేధావిపై ఏపీ ప్రభుత్వం కేసులు నమోదు చేసి వేధింపులకు గురిచేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆమె తెలిపారు. హైదరాబాద్‌లో నాగేశ్వర్‌ను అరెస్ట్ చేయాలని చూస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని ఆమె హెచ్చరించారు. ఇదే క్రమంలో తెలంగాణ ప్రభుత్వంపై కూడా కవిత విమర్శలు చేశారు. భద్రాచలం ప్రభుత్వాసుపత్రిలో మార్చురీ వాహనం ఇవ్వకపోవడంతో, వడదెబ్బ మృతుడి కుటుంబం మృతదేహాన్ని కిలోమీటరుకు పైగా భుజాలపై మోసుకెళ్లిన ఘటనపై ఆమె విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటనతో రేవంత్ రెడ్డిది అమానవీయ ప్రభుత్వమని, పేదల పట్ల ఎంత నిర్దయగా ఉందో అర్థమవుతోందని కవిత 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు.

### ప్రధాని మోదీతో కేరళ

### నూతన సీఎం సతీశన్

## తొలి భేటీ




కేరళ నూతన ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వి.డి. సతీశన్ నేడు ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీతో తొలిసారి సమావేశమయ్యారు. రాష్ట్రంలో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ కూటమి ఘన విజయం సాధించిన తర్వాత కేంద్ర ప్రభుత్వంతో సత్సంబంధాలు నెలకొల్పుకునే దిశగా ఈ భేటీకి ప్రాధాన్యం ఏర్పడింది. ప్రధాని కార్యాలయంలో సుమారు 20 నిమిషాల పాటు ఈ సమావేశం జరిగింది. రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన పలు కీలక ప్రాజెక్టులకు కేంద్రం మద్దతు ఇవ్వాలని కోరుతూ సీఎం సతీశన్.. ప్రధానికి ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సమావేశంలో కేరళ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ. జయతిలక్ కూడా పాల్గొన్నారు. దశాబ్ద కాలం పాటు అధికారంలో ఉన్న పినరయి విజయన్ నేతృత్వంలోని ఎల్‌డీఎఫ్‌ను ఓడించి యూడీఎఫ్ అధికారంలోకి వచ్చిన కొద్ది రోజులకే ఈ భేటీ జరగడం రాజకీయంగా ఆసక్తి రేపింది.మౌలిక సదుపాయాల కల్పన, ఆర్థిక సహాయం, పెండింగ్‌లో ఉన్న రైల్వే, జాతీయ రహదారుల ప్రాజెక్టులు, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి వంటి అంశాలపై చర్చ జరిగినట్లు సమాచారం. అయితే, భేటీ అనంతరం బయటకు వచ్చిన సతీశన్.. చర్చల వివరాలను వెల్లడించలేదు.రెండు రోజుల పర్యటనలో భాగంగా ఢిల్లీ వచ్చిన ఆయన, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, హోంమంత్రి అమిత్ షా, విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌లతో కూడా సమావేశం కానున్నారు.

### హైదరాబాద్‌లో ఒక్క ఇందిరమ్మ ఇల్లు చూపినా

# రాజకీయ సన్యాసం తీసుకుంటా..

### కేటీఆర్ సవాల్



కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్ నగరంలో ఒక్క ఇందిరమ్మ ఇల్లు కట్టినట్టు నిరూపించినా తాను శాశ్వతంగా రాజకీయ సన్యాసం తీసుకుంటానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ విసిరారు. ఎస్సీ, ఎస్టీలకు 6 లక్షలు, మిగతా వారికి 5 లక్షల ఇండ్లు ఇస్తామని చెప్పి ఒక్కటి కూడా కట్టలేదని స్పష్టంచేశారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అధ్యక్షతన సోమవారం నగరంలో నిర్వహించిన కూకట్‌పల్లి నియోజకవర్గ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. ఇందిరమ్మ ఇండ్ల పేరుతో కాంగ్రెస్ నాటకాలు ఆడుతున్నదని మండిపడ్డారు. రెండున్నరేండ్లు దాటుతున్నా ప్రభుత్వం హైదరాబాద్‌లో గానీ, కూకట్‌పల్లి నియోజకవర్గంలో గానీ పేదల కోసం ఒక ఇల్లైనా కట్టిం దా? ఒక ఇటుకైనా పేర్చిందా? అని నిలదీశారు.

ఇందిరమ్మ రాజ్యం, ప్రజాపాలన, ఇందిరమ్మ ఇండ్లు అంటూ పెద్దపెద్ద డైలాగులు చెప్పిన కాంగ్రెస్, అధికారంలోకి వచ్చాక శని, ఆదివారాలు వస్తే చాలు పేద ల ఇండ్లు కూలగొట్టడమే పనిగా పెట్టుకున్నదని విమర్శించారు. హైడ్రా పేరుతో పేదల జీవితాల్లో కాంగ్రెస్ అరాచకం సృష్టిస్తున్నదని మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఈ కొద్ది కాలంలోనే రియల్ ఎస్టేట్ రంగం పూర్తిగా కుదేలైందని వాపోయారు. సెంట్రింగ్ కార్మికులు, హమాలీలు ఉపాధి కోల్పోయి ఇంది రాపార్ వద్ద ఆందోళన చేశారని, వారికి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మద్దతుగా నిలిచారని తెలిపారు. భవన నిర్మాణ రంగ కార్మికులకు గులాబీ జెండా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

మళ్లీ వచ్చేది బీఆర్ఎస్సే

2028లో ముమ్మాటికీ వచ్చేది గులాబీ జెండాయేనని, ముఖ్యమంత్రి అయ్యేది కేసీఆరేనని కేటీఆర్ స్పష్టంచేశారు. 'నాడు 24 గంటల కరెంట్ ఎలాగైతే ఇచ్చామో, రేపు అధికారంలోకి రాగానే హైదరాబాద్ మహానగరంలో 24 గంటల ఉచిత తాగునీరు ఇచ్చే బాధ్యత కూడా నాదే' అని ఆడబిడ్డలకు మాట ఇచ్చారు. తెలంగాణ ఏర్పాటుకు ముందు కాంగ్రెస్ పాలనలో కరెంట్, నీటి కొరత తీవ్రంగా ఉండేదని, పట్టుదలతో 24 గంటల నిరంతర కరెంట్‌ను హైదరాబాద్ నగరానికి, రాష్ట్రానికి అందించామని గుర్తుచేశారు. తిరిగి అధికారంలోకి వచ్చిన వెంటనే దగ్గరుండి మరీ హైదరాబాద్ నగరానికి 24 గంటల తాగునీటిని అందించేందుకు తానే బాధ్యత తీసుకుంటానని ప్రకటించారు. ప్రతి వర్గాన్నీ మోసం చేసింది కాంగ్రెస్ అని ఆగ్రహం వ్యక్తంచేశారు. కాంగ్రెస్ వచ్చాక హైదరాబాద్ నగరానికి రూపాయి కూడా అదనంగా ఖర్చు చేయలేదని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో నిర్మించిన అనేక ఫ్లై ఓవర్ల నుంచి మొదలుకొని టిమ్స్ దవాఖానల వరకు రిబ్బన్ కట్ చేసి ప్రతీది తామే కట్టినట్టు రేవంత్‌రెడ్డి బిల్డప్ ఇస్తున్నాడని ఎద్దేవాచేశారు.

దొంగ ఓట్లపై ప్రత్యేక శ్రద్ధ పెట్టండి

పదేండ్లలో అభివృద్ధే లక్ష్యంగా తదేక దీక్షతో పని చేశామని, ఈసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కష్టకాలంలో పార్టీ వెంట ఉన్న ప్రతి ఒక కార్యకర్తనూ, నాయకుడినీ గుర్తుంచుకొని తగిన అవకాశాలు కల్పిస్తామని కేటీఆర్ భరోసా ఇచ్చారు. 'ప్రతి కార్యకర్తకూ, నాయకుడికీ ఇది నా హామీ' అని చెప్పారు. ఈసారి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం డిజిటల్ రూపంలోనే నిర్వహిస్తున్నామని, సభ్యత్వ నమోదుకు సంబంధించిన కార్యక్రమం, కమిటీల ఏర్పాటు దాదాపు 50 రోజుల నుంచి 60 రోజుల పాటు కొనసాగుతుందని ఈ సందర్భంగా తెలిపారు. సభ్యత్వ నమోదుకు సంబంధించి కూడా పార్టీ కార్యకర్తలకు ప్రత్యేక శిక్షణ ఇస్తామని ఆయన తెలిపారు.

ఈ సందర్భంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్)పై కేటీఆర్ ప్రత్యేకంగా ప్రజెంటేషన్ ఇచ్చారు. కాంగ్రెస్, బీజేపీ నమోదు చేయించిన దొంగ ఓట్లపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, అర్హులైన ఏ ఒకరి ఓటు కూడా పోకుండా పార్టీ శ్రేణులు ప్రజలకు అండగా ఉండాలని పిలుపునిచ్చారు. ప్రతి బూత్ నుంచీ తగిన ప్రణాళికతో ముందుకు పోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు కుర్మయగారి నవీన్ రావు, శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే వివేకానంద గౌడ్, సీనియర్ నాయకులు గజ్జెల నగేశ్, రాగిడి లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేటర్లు మందాడి సత్యనారాయణ, జూపల్లి సత్యనారాయణ, ముద్దం నర్సింహయాదవ్, ఆవుల రవీందర్‌రెడ్డి, శ్రవణ్, పండాల సతీశ్‌గౌడ్, సబీహాబేగం, ఎర్రబెల్లి సతీశ్‌రావు పాల్గొన్నారు.

### ఇందిరమ్మ ఇళ్ల పేరుతో కాంగ్రెస్ మోసం..

## రియల్ ఎస్టేట్ కుదేలైంది

### : రాంచందర్ రావు



ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలను మోసం చేస్తోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కూకట్‌పల్లి బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రేవంత్‌రెడ్డి సర్కార్ ప్రజలను ప్రలోభాలకు గురి చేస్తోందని ధ్వజమెత్తారు. గత కేసీఆర్ ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పేరుతో మోసం చేయగా, ఇప్పుడు కాంగ్రెస్ కూడా అదే బాటలో నడుస్తూ పేదలకు తీవ్ర అన్యాయం చేస్తోందని మండిపడ్డారు.

ఎంఐఎం ఒత్తిడికి లొంగి హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌ను మూడు ముక్కలు చేశారని దుయ్యబట్టారు. నగరంలో డివిజన్ల ఏర్పాటుపై అధికారులకే క్లారిటీ లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి మజ్లిస్ పార్టీయే ముఖ్యమని, నగర ప్రజలు కాదని విమర్శించారు. భాగ్యనగరంలో తాగునీటి ఎద్దడి, కాలుష్య నియంత్రణపై ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని, చిన్న వాన పడితేనే నగరం మునిగిపోతోందని ఆందోళన వ్యక్తం చేశారు.గత బీఆర్ఎస్ పాలనలో నేతలు రియల్ ఎస్టేట్ పేరుతో జేబులు నింపుకోగా, ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో ఆ రంగం పూర్తిగా కుదేలైందని రామచందర్ రావు ఆరోపించారు. హైదరాబాద్‌ను నిజమైన విశ్వనగరంగా మార్చడం, అవినీతి రహిత పాలన అందించడం ఒక్క బీజేపీకే సాధ్యమని స్పష్టం చేశారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ పార్టీలకు ప్రజలు బుద్ధి చెప్పి, బీజేపీని గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు.

## బంగ్లాదేశీ చొరబాటుదారులు తక్షణమే పారిపోండి

### : పశ్చిమ బెంగాల్ సీఎం సువేందు అధికారి

- బంగ్లాదేశ్ అక్రమ వలసదారులకు సువేందు అధికారి డెడ్లీ వార్నింగ్
- మిమ్మల్ని జైళ్లలో పెట్టి, తిండి పెట్టి పోషించడం మాకు ఇష్టం లేదని వ్యాఖ్య
- చొరబాటుదారులను గుర్తించేందుకు రెడీ అవుతున్న యాక్షన్ ప్లాన్



2

## తెలంగాణ గవర్నర్ ను కలిసిన కవిత...

### రేవంత్ సర్కారుపై ఫిర్యాదు

భూసేకరణ బాధితుల సమస్యలపై గవర్నర్‌ను కలిసిన కవిత

ఖమ్మం, పరిగి, ఆర్‌ఆర్‌ఆర్ బాధితుల సమస్యలను వివరించిన కవిత

రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు

బాధితులకు న్యాయం జరగకపోతే మళ్లీ ఉద్యమిస్తామని హెచ్చరిక



2

RNI No Tel / 2012 /4241
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in

# శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామివారిని దర్శించుకుని కమిషనర్ ప్రత్యేక పూజలు



సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా మంగళవారం పవిత్ర త్రివేణి సంగమంలో దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు పుష్కర స్నానం ఆచరించారు. అనంతరం శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు కమిషనర్ కు పూర్ణ కుంభ స్వాగతం పలికి శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామివారికి అభిషేకం మరియు పార్వతి దేవి ఆలయంలో అర్చనల అనంతరం అర్చక స్వాములు ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు.పుష్కరాల నిర్వహణకు చేపట్టిన ఏర్పాట్లపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని, రోజు రోజుకు భక్తుల రద్దీ పెరుగుతున్న దృష్ట్యా స్వామి దర్శనం సత్వరం జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.భక్తులు అధిక సంఖ్యలో విచ్చేస్తున్న దృష్ట్యా పరిశుభ్రత, భద్రత, తాగునీరు మరియు ఇతర మౌలిక సదుపాయాలను కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఎడిసి ఎం కృష్ణవేణి, ఆర్ జేసీ రామకృష్ణారావు, డిప్యూటీ కమిషనర్ ఆర్ సునీత, ఆలయ ఈవో ఎస్ మహేష్, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ మార్చి వాల్యుయేషన్ రెమ్యునరేషన్ చెల్లించాలని నిరసన



ఇంటర్మీడియెట్ మార్చి వాల్యుయేషన్(మూల్యాంకనం) విధులు నిర్వర్తించిన అధ్యాపకులకు రెమ్యునరేషన్ చెల్లించాలని డిమాండ్ చేస్తూ సోమవారం హనుమకొండ జూనియర్ కాలేజీలోని స్పాట్ కేంద్రం వద్ద అధ్యాపకులు నిరసన చేపట్టారు. ఇంటర్ వార్షిక పరీక్షల మూల్యాంకనం చేపించుకొని, ఫలితాలు కూడా విడుదల చేసిన ఇంటర్ విద్యా మండలి, మూల్యాంకనం చేసిన అధ్యాపకులకు రెమ్యూనరేషన్ చెల్లించకపోవడం వల్ల అధ్యాపకులు ఇంటర్ విద్య ఆర్ జె డి గోపాల్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. వెంటనే డబ్బులు చెల్లించాలని వారు ప్రభుత్వానికి, అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం ఇంటర్మీడియెట్ ఆర్జేడీ అజ్మీర గోపాల్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ సబ్జెక్టుల అధ్యాపకులు పాల్గొన్నారు.

# పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి – సి. ఐ. సుధాకర్ రెడ్డి,




పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని సి. ఐ. సుధాకర్ రెడ్డి, అన్నారు. మంగళవారం బక్రీద్ పండుగ సందర్భంగా శాయంపేట మండలంలో పీస్ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశంలో సీఐ మరియు ఎస్. ఐ పాల్గొని, పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని సూచనలు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పరస్పర సహకారంతో పండుగను ప్రశాంతంగా నిర్వహించాలని ప్రజలకు విజ్ఞప్తి చేయడం జరిగింది.

# ఎన్టీఆర్ నాటిన మొక్కను చంద్రబాబు మహావృక్షంలా చేశారు: నక్కా ఆనందబాబు



మహానాడు వేదికగా టీడీపీ నేత, మాజీ మంత్రి నక్కా ఆనందబాబు ఎస్సీ సంక్షేమంపై మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. నాడు స్వర్గీయ ఎన్టీఆర్ నాటిన 'టీడీపీ' అనే మొక్కను, నేడు చంద్రబాబు ఒక మహావృక్షంగా తీర్చిదిద్దారని ఆయన కొనియాడారు. "పేదవాడికి కూడు, గుడ్డ, నీడ" అనే లక్ష్యంతో స్థాపించబడిన తెలుగుదేశం పార్టీ, సామాజిక న్యాయానికి కట్టుబడి పనిచేస్తున్న ఏకైక రాజకీయ పార్టీ అని ఆయన స్పష్టం చేశారు. చంద్రబాబు దళితులకు కీలక పదవులు కట్టబెట్టి, వారిని ఉన్నత స్థానాల్లో నిలబెట్టారని ఆనందబాబు గుర్తుచేశారు. దళితులలోని 59 కులాలకు న్యాయం చేసేందుకు వర్గీకరణకు మద్దతు ఇవ్వడంతో పాటు, వారి స్థితిగతుల మెరుగుదలకు జస్టిస్ పున్నయ్య కమిటీని ఏర్పాటు చేసి, సూచనలను అమలు చేసింది టీడీపీ ప్రభుత్వమేనని వివరించారు. రాష్ట్రంలో తొలిసారిగా ఎస్సీ కమిషన్‌ను ఏర్పాటు చేసి, దళితుల హక్కుల పరిరక్షణకు చంద్రబాబు బాటలు వేశారని తెలిపారు. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు దళిత విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్య, విదేశీ విద్య అవకాశాలు కల్పించామని, దళితవాడల్లో సీసీ రోడ్లతో మౌలిక వసతులు మెరుగుపరిచామని చెప్పారు. ఇదే సమయంలో, జగన్‌మోహన్ రెడ్డి పాలనలో దళితులపై దమనకాండ కొనసాగిందని ఆయన తీవ్రంగా ఆరోపించారు. ఎవరి పాలనలో దళితులకు నిజమైన అభివృద్ధి, అవకాశాలు, గౌరవం లభించాయో దళిత సోదరులు ఆలోచించుకోవాలని నక్కా ఆనందబాబు పిలుపునిచ్చారు.

# బంగ్లాదేశీ చొరబాటుదారులు తక్షణమే పారిపోండి

## : పశ్చిమ బెంగాల్ సీఎం సువేందు అధికారి



పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో, అంతర్గత భద్రతా వ్యవహారాలలో కీలక పరిణామం చోటుచేసుకుంది. రాష్ట్రంలో అక్రమంగా నివసిస్తున్న బంగ్లాదేశీ వలసదారులకు పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి సువేందు అధికారి కఠిన హెచ్చరికలు జారీ చేశారు. అక్రమ చొరబాటుదారులను ఏరిపారేసే చర్యలను ముమ్మరం చేయాలని ఆయన అధికారులను ఆదేశిస్తూ.. "బంగ్లాదేశీ చొరబాటుదారులు ఎవరైనా ఉంటే వేగంగా ఇక్కడి నుంచి పారిపోండి. మిమ్మల్ని జైళ్లలో పెట్టి, మా ప్రజాధనంతో తిండి పెట్టి పోషించడం మాకు ఎంతమాత్రం ఇష్టం లేదు. మా డబ్బును ఎందుకు వృథా చేయాలి?" అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. బీజేపీ ప్రధాన ఎన్నికల హామీలలో ఒకటైన అక్రమ వలసదారుల ఏరివేతపై ఇప్పుడు సువేందు సర్కార్ పూర్తిస్థాయిలో యాక్షన్ ప్లాన్‌ను అమలు చేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా చొరబాటుదారులను గుర్తించి, వారిని నిర్బంధించడానికి ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అక్రమంగా ఉంటున్న బంగ్లాదేశీయులతో పాటు రోహింగ్యాలను కూడా కచ్చితంగా గుర్తించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు వెళ్లాయి. ఈ మేరకు బెంగాల్‌లోని అన్ని జిల్లాల కలెక్టర్లకు ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి లిఖితపూర్వక మార్గదర్శకాలు జారీ అయ్యాయి. నిర్బంధ కేంద్రాల ఏర్పాటు కోసం అనువైన స్థలాలను తక్షణమే అన్వేషించాలని జిల్లా యంత్రాంగాలను ఆదేశించారు.

ముఖ్యమంత్రి సువేందు అధికారి ఇచ్చిన ఈ గట్టి వార్నింగ్‌తో పశ్చిమ బెంగాల్ సరిహద్దు జిల్లాలైన ఉత్తర 24 పరగణాలు, మాల్దా వంటి ప్రాంతాలలో అప్పుడే చలనం మొదలైంది. చాలామంది అక్రమ వలసదారులు తమ సొంత దేశానికి తిరిగి వెళ్ళిపోవడానికి సరిహద్దుల వైపునకు కదులుతున్నట్టు నివేదికలు చెబుతున్నాయి. పట్టుబడిన చొరబాటుదారుల గుర్తింపును నిర్ధారించిన తర్వాత, చట్టపరమైన ప్రక్రియ పూర్తి చేసి వారిని తిరిగి బంగ్లాదేశ్ పంపివేయడానికి ప్రభుత్వం సర్వసిద్ధం అవుతోంది. ఈ నిర్ణయం దేశవ్యాప్తంగా మరోసారి అక్రమ వలసల అంశంపై పెద్ద ఎత్తున చర్చకు దారితీసింది.

# తెలంగాణ గవర్నర్ ను కలిసిన కవిత... రేవంత్ సర్కారుపై ఫిర్యాదు



రాష్ట్ర ప్రభుత్వ భూసేకరణ కారణంగా నిరాశ్రయులైన బాధితులకు న్యాయం చేయాలని తెలంగాణ రక్షణ సమితి (టీఆర్ఎస్) అధ్యక్షురాలు కె. కవిత గవర్నర్‌ను కోరారు. మంగళవారం ఆమె ధర్మ సమాజ్ పార్టీ అధ్యక్షుడు విశారదన్ మహారాజ్, పలువురు బాధితులతో కలిసి గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాను లోక్‌భవన్‌లో కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు ఒక వినతిపత్రం సమర్పించారు. ఖమ్మం జిల్లా వెలుగుమట్లలో ఇళ్లు కూల్చివేతకు గురైన బాధితులందరికీ ఇంటి స్థలాలు కేటాయించాలని, పరిగి మండలం కడ్లాపూర్‌లో ఇండస్ట్రియల్ పార్క్ కోసం జారీ చేసిన భూసేకరణ నోటీసును రద్దు చేయాలని వారు గవర్నర్‌ను కోరారు. అలాగే, రీజినల్ రింగ్ రోడ్ (ఆర్ఆర్ఆర్) అలైన్‌మెంట్ మార్పు, ఇతర భూసేకరణ సమస్యలను కూడా పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. గవర్నర్‌తో భేటీ అనంతరం కవిత మీడియాతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మహిళల ఇళ్లను కూల్చివేస్తున్నారని, రేవంత్ రెడ్డి ఒక నిర్దయుడైన ముఖ్యమంత్రి అని, కాంగ్రెస్ ప్రభుత్వం దుర్మార్గమైన పాలన అందిస్తోందని ఆమె విమర్శించారు. వంద రూపాయల చీరలు పంచి బాధితులను లక్షాధికారులను చేశానని సీఎం అబద్ధాలు చెబుతున్నారని ఆరోపించారు. తమ పోరాటాల ఫలితంగా వెలుగుమట్ల బాధితులకు అదే స్థలంలో భూమి కేటాయించడానికి ప్రభుత్వం అంగీకరించిందని, పరిగి, ఆర్ఆర్ఆర్ భూసేకరణ ప్రక్రియలను నిలిపివేసిందని కవిత తెలిపారు. ఇవి పాక్షిక విజయాలని, సంపూర్ణ న్యాయం కోసం కేంద్రం ప్రమేయం అవసరమని, అందుకే గవర్నర్‌ను కలిశామన్నారు. గవర్నర్ సానుకూలంగా స్పందించారని, అన్ని అంశాలపై నివేదిక తెప్పించుకుని న్యాయం చేస్తారని ఆశిస్తున్నట్లు చెప్పారు. బాధితులకు న్యాయం జరగని పక్షంలో మరోసారి ఉద్యమబాట పడతామని ఆమె హెచ్చరించారు

# ప్రతి మహిళ ఆర్థికంగా ఎదగాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ సంకల్పం

**– మహిళా సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది,**

**– ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని,**

**– మహిళా శక్తి వారోత్సవాలలో భాగంగా మహిళా సమైక్య భవనం లకు శంకుస్థాపన,**

**– ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి,**



సంగెం మండలంలోని గవిచర్ల రైతు వేదికలో మహిళా శక్తి వారోత్సవాల సందర్భంగా గవిచర్ల, తీగరాజు పల్లి, సోమ్లా తండా, పెద్ద తండా గ్రామాలలో నిర్మించనున్న మహిళా సమైక్య భవనం లకు పరకాల నియోజకవర్గం శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అంతకముందు రాష్ట్ర గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ...ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.మహిళల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎనలేని ప్రాధాన్యత ఇస్తోందని,కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళా సంఘాల వ్యవస్థ ప్రారంభమైనదని, దేశం రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే మహిళల ద్వారా సాధ్యమవుతుందన్నారు. రాష్ట్రంలోని మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేయడం లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేసిందన్నారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు పరిమితిని రూ 5 లక్షల నుండి 10 వరకు పెంచి, బ్యాంకు రుణాల వడ్డీని ప్రభుత్వమే భరిస్తుంది అన్నారు. మహిళలకు ఉచితబస్ ప్రయాణం, పెట్రోల్ బంకులు,సోలార్ విద్యుత్ ఉత్పత్తి, రైస్ మిల్లులు, మహిళా శక్తి సూపర్ బజార్లు, మహిళా ఉత్పత్తుల మార్కెటింగ్కు అనుగుణంగా ఆధునిక వసతులతో గ్రామ మహిళా భవనాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు.సంగెం మండల మహిళా సమైక్యకు బస్సు కొనుగోలు ద్వారా నెలకు దాదాపు 65 వేల ఆదాయం వస్తుందని అన్నారు. పరకాల మహిళా డైరీ ఏర్పాటు మహిళలపై పూర్తి నమ్మకంతో ఏర్పాటు చేస్తున్నామని, ప్రతి మహిళా భాగస్వామ్యం కావాలని కోరారు.రేవంత్ అన్న నాయకత్వంలో మహిళా సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో శంకుస్థాపనలు మేమే చేస్తాం, ప్రారంభోత్సవాలు మేమే చేస్తాం అని అన్నారు.ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని, గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలకులు ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని అన్నారు.మహిళల ఆర్థిక స్వావలంబన, సామాజిక అభివృద్ధికి తోడ్పడే మహిళా సమైక్య భవనాలు ఉపయోగపడతాయన్నారు.మహిళలు అన్ని రంగాల్లో ముందుండి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు

# బక్రీద్ పండుగ ప్రశాంతంగా జరుపుకోవాలని శాంతి కమిటీ సమావేశం



రాబోయే బక్రీద్ పండుగను దృష్టిలో ఉంచుకుని, మతసామరస్యాన్ని కాపాడేందుకు మరియు పండుగను ప్రశాంతంగా నిర్వహించేందుకు స్థానిక పోలీసు ఆధ్వర్యంలో మంగళవారం శాంతి కమిటీ సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో హిందూ, ముస్లిం మతాలకు చెందిన సుమారు ల50 మందిలి ప్రముఖులు, ప్రతినిధులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు. సమావేశానికి అధ్యక్షత వహించిన ఏనుమాముల పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ జవ్వాజి సురేష్ మాట్లాడుతూ, పండుగ వేళ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలందరూ సహకరించాలని కోరారు. అన్ని వర్గాల ప్రజలు ఒకరి మత ఆచారాలను ఒకరు గౌరవించుకుంటూ పండుగను సోదరభావంతో జరుపుకోవాలని సూచించడం జరిగింది.సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు ప్రచారాలు, రెచ్చగొట్టే పోస్ట్‌లను నమ్మవద్దని మరియు అటువంటి వాటిని షేర్ చేయవద్దని పోలీసులు సూచించారుపండుగ సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఏదైనా అనుమానాస్పద కదలికలు కనిపిస్తే వెంటనే పోలీసులకు (డయల్ 100) సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో పాల్గొన్న మత పెద్దలు, పప్రజలు పండుగను ప్రశాంతంగా జరుపుకునేలా పోలీసులు పూర్తి సహకారం అన్నారు

RNI No Tel / 2012 /4241
హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in
27 బుధవారం మే 2026

# పాలమూరు ప్రాజెక్టులపై సీఎం పర్యటన అంత డ్రామా కప్పటి. పాండురంగారెడ్డి


## పాలమూరు ప్రాజెక్టులపై సీఎం పర్యటన అంతా డ్రామా..

## పదేళ్ల 'బీఆర్ఎస్' వంచన, రెండేళ్ల 'కాంగ్రెస్' నిర్లక్ష్యంపై – కప్పాటి పాండురంగా రెడ్డి నిలదీత!

( హైదరాబాద్ ఎస్టేట్ మహేశ్వరం ప్రతినిధి కృష్ణ చారి మే 26:)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కపటి పాండురంగారెడ్డి మాట్లాడుతూ...

ఉమ్మడి పాలమూరు జిల్లాను కరువు రహిత జిల్లాగా మారుస్తామంటూ కాలయాపన చేస్తూ, ప్రాజెక్టుల పేరుతో రాజకీయ లబ్ధి పొందుతున్న ఇటు గత బీఆర్ఎస్, అటు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాల వైఖరిపై రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ పూర్వ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు. ఈ నెల 30, 31 తేదీల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టబోయే పాలమూరు ప్రాజెక్టుల సందర్శన కేవలం వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే తప్ప, జిల్లాపై ఉన్న ప్రేమతో కాదని స్పష్టమవుతోంది.గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాటు అధికారంలో ఉండి పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని రీ–డిజైనింగ్ పేరుతో తొక్కిపెట్టింది మహా వంచన చేసింది. కమీషన్ల కోసం ప్రాజెక్టు అంచనాలను పెంచారే తప్ప, క్షేత్రస్థాయిలో పనులను పూర్తి



చేయలేదు. ఆర్డీఎస్ ( ఆర్డీఎస్ ) వంటి కీలక ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేసి ఉమ్మడి జిల్లా రైతాంగాన్ని నిలువునా ముంచారు. కమీషన్ల కక్కుర్తి పడి కరవు జిల్లాకు తీవ్ర అన్యాయం చేసారు. పాలమూరు గుండె నిండా నీళ్లు నింపుతామని చెప్పి, పదేళ్ల పాటు ప్రజలను కేవలం ఓటు బ్యాంకుగా వాడుకొని వలసల జిల్లాగానే మిగిల్చింది గత ప్రభుత్వం. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా.. పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా గానీ, కేంద్రం నుండి పర్యావరణ, అటవీ అనుమతులు గానీ సాధించడంలో పూర్తిగా విఫలమైంది. గోర నిర్లక్ష్యం చేసింది. ప్రాజెక్టులకు బడ్జెట్‌లో సరైన నిధులు కేటాయించలేదు. భూసేకరణ పనులు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. నిర్వాసితులకు ఇవ్వాల్సిన పరిహారం ఊసే లేదు.ప్రాజెక్టుల సమగ్ర నివేదికల (డీపీఆర్ ) రూపకల్పనలో, సాంకేతిక లోపాలను సవరించడంలో ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వహించింది. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణా రావు, శ్రీహరి, ఇప్పటివరకు కేవలం కాగితాల మీద, ఏసీ రూముల్లో సమీక్షలు నిర్వహించారే తప్ప, క్షేత్రస్థాయిలో ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు.అధికారంలోకి వస్తే శరవేగంగా పనులు పూర్తి చేస్తామని నిరుద్యోగులను, రైతులను నమ్మించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పుడు మంత్రులు, ఎమ్మెల్యేలను ముందు పంపి హడావుడి చేయడం హాస్యాస్పదం. ఇప్పటికైనా ఈ రాజకీయ డ్రామాలను పక్కనబెట్టి... తక్షణమే పాలమూరు ప్రాజెక్టులకు ప్రత్యేక నిధులు కేటాయించాలి, భూసేకరణ పూర్తి చేయాలి, మరియు పెండింగ్ అనుమతులను సాధించాలి. లేనిపక్షంలో ఉమ్మడి పాలమూరు జిల్లా ప్రజలు, రైతాంగం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించడం ఖాయం అని పాండురంగా రెడ్డి హెచ్చరించారు.

# పహాడీ షరీఫ్ 64 డివిజన్‌లో ఘనంగా హెల్త్ కార్డ్, ఆరోగ్యశ్రీ కార్డ్‌ల పంపిణీలో పాల్గొన్న దేప భాస్కర్ రెడ్డి

( హైదరాబాద్ ఎస్టేట్ మహేశ్వరం ప్రతినిధి కృష్ణ చారి మే 26:)



ప్రజలందరికీ మెరుగైన ఉచిత వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం పహాడీ షరీఫ్ 64 డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ యూసుఫ్ ఖాద్రీ ఆధ్వర్యంలో హెల్త్ కార్డ్ మరియు ఆరోగ్యశ్రీ కార్డ్‌ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టిపిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి పాల్గొని లబ్ధిదారులకు కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...పేద, మధ్యతరగతి ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యం భారంగా మారకూడదనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ, హెల్త్ కార్డుల ద్వారా ఉచిత వైద్య సేవలను మరింత బలోపేతం చేస్తోందని అన్నారు అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు , అఫ్జల్,భూపాల్ రెడ్డి, ఫాజిల్ ఖాద్రీ, భాను,వసీం, రజనీకాంత్ గౌడ్,నిసార్ హసన్,ఒమర్,హబీబ్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద పాల్గొన్నారు....

# జాతీయ సదస్సులో రంగారెడ్డి జిల్లా ఎస్సీ చైర్మన్‌గా క్యారగారి శ్రీధర్‌కు నియామక ఉత్తర్వులు

( హైదరాబాద్ స్టేట్ మహేశ్వరం ప్రతినిధి కృష్ణ చారి మే 26:)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కి చెందిన క్యార గారి శ్రీధర్ మాట్లాడుతూ.....న్యూఢిల్లీ లో ఏఐసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ రాజేంద్ర పాల్ గౌతమ్ ఆధ్వర్యంలో 15 రాష్ట్రాల ఎస్సీ డిపార్ట్మెంట్ జిల్లా చైర్మన్ల జాతీయ సదస్సు ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐసీసీ అధినాయకుడు,భారత ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ హాజరై,ఎస్సీ వర్గాల సాధికారత,సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ పార్టీ కట్టుబాటును పునరుద్ఘాటించారు.కార్యక్రమం అనంతరం ఎస్సీ డిపార్ట్మెంట్ నూతన జిల్లా చైర్మన్లకు నియామక ఉత్తర్వులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్‌గా నియమితులైన క్యారగారి శ్రీధర్ కి రాజేంద్ర పాల్ గౌతమ్,ఏఐసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ కోఆర్డినేటర్ నగరిగారి ప్రీతం, అలాగే టీపీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్, మనకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ చేతుల మీదుగా ఉత్తర్వులు అందజేశారు.ఈ నియామకం పట్ల జిల్లా నాయకులు,పార్టీ కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ,క్యారగారి శ్రీధర్ తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించి పార్టీకి మరింత బలం చేకూరుస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు.

# ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలు విడుదల చేయాలి

## ప్రభుత్వ సలహదారు వీహెచ్ తో బీసీ నేతల చర్చలు

హైదరాబాద్, మే 26: ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేసి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును కాపాడాలని, బీసీ వర్గాలకు న్యాయం జరిగే విధంగా చూడాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈమేరకు మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ (బీసీ సంక్షేమం, అభివృద్ధి) సలహదారులు వి.హనుమంతరావుతో గుజ్జ సత్యంతో కూడిన ప్రతినిధి బృందం బీసీ విద్యార్థుల సమస్యలపై చర్చించారు. అనంతరం గుజ్జ సత్యం మాట్లాడుతూ... బీసీ వర్గాల ప్రయోజనాలకు విరుద్ధంగా ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 7ను తక్షణమే రద్దు చేయాలని అన్నారు. బీసీ విద్యార్థులకు హాస్టల్ వసతులు, విద్యా సహాయ పథకాలను బలోపేతం చేయాలని కోరారు. విద్యార్థుల నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలను మరింత విస్తృతపరచాలని అన్నారు. విద్యా హక్కు, సామాజిక న్యాయ పరిరక్షణను అందించాలని అన్నారు. బీసీల సమస్యలపై త్వరలోనే సీఎం రేవంత్ రెడ్డి, ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్కతో కలిసి చర్చించి వరిష్కారమయ్యే విధంగా చూస్తానని వి.హనుమంతరావు హామీ ఇచ్చారని ఆయన తెలిపారు. బీసీ సమస్యల పరిష్కారం కోసం తనవంతు కృషి చేస్తానని వీహెచ్



అన్నారు. కార్యక్రమంలో మట్టా జయంతి గౌడ్, శంకరయ్య, అశోక్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# తుమ్మలూరు గ్రామంలో.. బాల్య వివాహాల అవగాహన సదస్సు= బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం తుమ్మేటి ఆండాలు కృష్ణ యాదవ్



( హైదరాబాద్ ఎస్టేట్ మహేశ్వరం ప్రతినిధి కృష్ణ చారి మే 25:)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని తుమ్మలూరు గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళికలో భాగంగా గ్రామ సర్పంచ్ తుమ్మేటి ఆండాలు కృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో.. బాల్య వివాహాల అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది 18 సంవత్సరాలలోపు బాలికలకు, 21 సంవత్సరాలలోపు బాలుడికి పెళ్లి చేయటం చట్ట విరుద్ధం అన్నారు బాల్యవివాహం జరిపించిన లేదా పాల్గొన్న ఏ వ్యక్తికైనా రెండు సంవత్సరాల కారాగర శిక్ష మరియు లక్ష రూపాయల వరకు జరిమానా ఉంటుందని పేర్కొన్నారు.. ఎక్కడైనా బాల్యవివాహాలు జరిగినట్లయితే వెంటనే ఈ నెంబర్ లకి 1098 100 112 181 ఫోన్ చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు ఈ యొక్క కార్యక్రమంలో... ఉప సర్పంచ్ సంగారెడ్డి వార్డు సభ్యులు సెక్రటరీ అలివేలు గ్రామస్తులు యువకులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి

## ఆర్పిఐ (ఏ) జాతీయ కార్యదర్శి పేరం శివ నాగేశ్వరరావు గౌడ్

హైదరాబాద్, మే 26: తెలంగాణలో త్వరలో జరగనున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు జరిగే విధంగా ప్రభుత్వం తగుచర్యలు తీసుకోవాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఏ) జాతీయ కార్యదర్శి పేరం శివ నాగేశ్వర రావు గౌడ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను ఆర్పిఐ(ఏ) ప్రతినిధి బృందం కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రాజ్యాంగబద్ధమైన హక్కుల ప్రకారం తగిన ప్రాతినిధ్యం కల్పించాలని, గ్రేటర్ పరిధిలో జరగనున్న జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కూడా రిజర్వేషన్లను పూర్తి స్థాయిలో అమలు చేయాలని కోరారు. మహిళల రాజకీయ సాధికారత కోసం 33 శాతం రిజర్వేషన్లు తప్పనిసరిగా అమలు చేయాలని అన్నారు. ప్రజాస్వామ్యంలో సామాజిక న్యాయం, సమాన ప్రాతినిధ్యం అత్యంత కీలకమని, బీసీ వర్గాల రాజకీయ భాగస్వామ్యాన్ని పెంచే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఆర్పిఐ(ఏ) నేతలు టి.రాజ్ కుమార్, జగన్, శ్రవణ్, తదితరులు పాల్గొన్నారు.



# ఇండియన్ బ్యాంక్ చీఫ్ మేనేజర్ సంగీత బదిలీ

హైదరాబాద్, మే 26: ఇండియన్ బ్యాంక్ బర్కత్ పుర బ్రాంచ్ చీఫ్ మేనేజర్ గా దాదాపు రెండున్నర సంవత్సరాలుగా పనిచేసి బ్యాంక్ అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేసిన జె.సంగీత న్యూ నల్లకుంట బ్రాంచ్ కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా బర్కత్ పుర బ్రాంచ్ లో నూతనంగా చీఫ్ మేనేజర్ గా బాధ్యతలు చేపట్టిన ఎం. అశోక్ కుమార్ కు స్వాగతం ఫలికారు. జె.సంగీతకు బ్యాంకు ఉద్యోగులు, సిబ్బంది, బ్యాంక్ వినియోగదారులు ఘనంగా విడ్కోలు పలికారు. సెంట్రల్ పీస్ అండ్ వెల్ఫేర్ కమిటీ సికింద్రాబాద్ జోన్ వర్కింగ్ ప్రెసిడెంట్, బ్యాంక్ సీనియర్ కస్టమర్ ఎన్. శరత్ శ్యామ్ ఆధ్వర్యంలో జె.సంగీతకు పుష్పగుచ్చం అందజేసి సత్కరించారు. బ్యాంక్ అభివృద్ధి కోసం అమె అందించిన సేవలను పలువురు ఈ సందర్భంగా కొనియాడారు. కార్యక్రమంలో ఎ.సందీప్, పి.చైతన్య, పి.అభిలాష్, బి.స్వాతి, టి.రెడ్డప్ప రెడ్డి, ఎన్. కోటేశ్వర్ రెడ్డి, ఎన్. శరత్ శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.



# ఇబ్రహీంపట్నంలో తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా

## ఉద్యమకారుల ఐక్యతకు వేదికైన తెలంగాణ సంక్షేమ సంఘం సమావేశం





హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి మే 26:–

తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ఉత్సాహభరితంగా జరిగింది.

రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కాచం సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై ఉద్యమకారుల సేవలను గుర్తు చేశారు. టీజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పల్లె వినయ్ కుమార్, రాష్ట్ర నాయకులు డబ్బికారి శ్రీనివాస్, బర్ల జగదీశ్వర్ యాదవ్ తదితరులు ఉద్యమ స్ఫూర్తిని కొనసాగించాల్సిన అవసరాన్ని ప్రస్తావించారు.

ఇబ్రహీంపట్నం నియోజకవర్గ చైర్మన్ బండి మహేష్, స్టీరింగ్ కమిటీ సభ్యులు, ఆర్టీసీ నాయకులు, జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు, మహిళా నాయకులు, ఉద్యోగ జేఏసీ ప్రతినిధులు, గ్రామ సర్పంచులు భారీ సంఖ్యలో పాల్గొని ఉద్యమకారుల ఐక్యతకు మద్దతు తెలిపారు.

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in
27 బుధవారం మే 2026

## రియల్ ఎస్టేట్ ఏజెంట్లకు అండగా ఉంటాను. రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు మారగోని యాదయ్య



రియల్ ఎస్టేట్ ఏజెంట్లకు అండగా ఉంటారని నూతనంగా ఎన్నికైన తెలంగాణ రియల్టర్స్ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు మారగోని యాదయ్య అన్నారు. ఏజెంట్ల సహాయ సహకారం లేకుండా రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధి సాధించలేదని కస్టమర్లు ప్లాట్లు కొనే దగ్గర నుండి రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయ్యే వరకు సేవలు అందించడంలో ఏజెంట్లు ముందుంటారని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రియల్ ఎస్టేట్ రంగాన్ని కుదేలు చేస్తున్నాయని కానీ ఈ రంగం నుండే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు 22 శాతం ఆదాయం వస్తుందని ఆయన తెలిపారు. రంగారెడ్డి జిల్లాలో రియల్ ఎస్టేట్ రంగాన్ని బలోపేతం చేస్తానని రియల్ ఎస్టేట్ లు సభ్యత్వం తీసుకొని రియల్ ఎస్టేట్ అసోసియేషన్ ని బలోపుతం చేయాలని అన్నారు రియల్ ఎస్టేట్ ఏజెంట్లు ఎక్కడ ఇబ్బందులు గురి కావద్దని రియల్ ఎస్టేట్ వ్యాపారంలో కమిషన్ ఎగ్గొట్టిన వారి భరతం పడతామని రియల్ ఎస్టేట్ ఏజెంట్లకు సమాన న్యాయం జరిగే విధంగా తెలంగాణ రియల్టర్స్ అసోసియేషన్ ముందు వరుసలో ఉంటుందని తెలియజేశారు. జిల్లాలో రియల్టర్లకు ఎలాంటి కష్టాలు, బాధలు వచ్చినా వారికి కమిషన్ విషయంలో అన్యాయం జరిగిన డబల్ రిజిస్ట్రేషన్ చేసిన పూర్తిగా రియల్టర్లకు అండగా ఉంటానని యాదగిరి అన్నారు నాకు ఈ పదవి బాధ్యతలు అప్పగించిన తెలంగాణ రియాల్టర్ అసోసియేషన్ అధ్యక్షుడు బొంగు వెంకటేష్ గౌడ్ గారికి ధన్యవాదాలు చెప్పారు

## పోషక ఆహారంపై అవగాహన సదస్సు



హైదరాబాద్ ఎస్టేట్ మద్దిరాల (ప్రతినిధి )
మద్దిరాల గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా కిషోర్ బాలికల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది దీనికి ముఖ్యఅతిథిగా ఐసిడిఎస్ సూపర్వైజర్ కే అనురాధ మరియు ఐసిపిఎస్ లింగ య్య నాయక్ మరియు లక్ష్మణ్ ముఖ్యఅతిథిగా హాజరై అనంతరం వారు మాట్లాడుతూ కిశోర బాలికలకు యుక్త వయసులో జరిగే పరిమాణాల గురించి అవగాహన సమావేశం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు జీ రమ కే అంజలి ఆర్ అన్నపూర్ణ మరియు ఆయాలు ఉప్పలమ్మ సుశీల మంగమ్మ వెంకటమ్మ మరియు కిశోర బాలికలు పిల్లల తల్లితండ్రులు గర్భిణీలు బాలింతలు పాల్గొనడం జరిగింది

## వివో ఏల నిరవధిక సమ్మె




హైదరాబాద్ ఎ స్టేట్ మద్దిరాల (ప్రతినిధి )
మండల కేంద్రంలో వీఏవోలు తొమ్మిదవ రోజు నిరవధిక సమ్మె చేయడం జరిగినది అనంతరం మండల అధ్యక్షురాలు పంతం పుష్ప మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించాలని పనికి తగ్గ వేతనం కల్పించాలని మరియు ఆరోగ్య భద్రత అర్హులైన వివో ఏ లను సీసీలుగా గుర్తించి ప్రభుత్వ ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగినది కనీస వేతనం 20వేల రూపాయలు సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి హెచ్ఆర్ పాలసీ అందించాలని ట్యాబ్ నెట్వర్క్ సౌకర్యం కల్పించాలని గ్రామీణ పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కను కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల వివోఏలు శే రి రాధిక, భాగ్యలక్ష్మి, కళ్యాణి, వెంకన్న బాలయ్య, హర్షిని యాదగిరి, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## కోహెడలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటనకు భారీ ఏర్పాట్లు
## జూన్ 3న అంతర్జాతీయ స్థాయి మార్కెట్‌కు శంకుస్థాపన



హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి మే 26:-
రంగారెడ్డి జిల్లా కోహెడలో జూన్ 3న నిర్వహించనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కార్యక్రమానికి ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, మల్కాజిగిరి పోలీసు కమిషనర్ సుమతి కలిసి కోహెడలో జరుగనున్న ముఖ్యమంత్రి కార్యక్రమ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆదిబట్ల సర్కిల్ తొర్రూర్ డివిజన్ పరిధిలోని కోహెడ రెవెన్యూ సర్వే నంబర్ 167/1లో వ్యవసాయ మార్కెట్ ఏర్పాటుకు జూన్ 3న ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం 239 ఎకరాలు కేటాయించిన నేపథ్యంలో అక్కడ సాగు చేస్తున్న రైతులను గుర్తించి అర్హులైన వారికి న్యాయం చేస్తామని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ దేశంలోనే ప్రత్యేక గుర్తింపు పొందేలా 239 ఎకరాల్లో అంతర్జాతీయ స్థాయి ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌తో పాటు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం నిర్మించనున్నట్లు తెలిపారు. కోహెడ మార్కెట్ తెలంగాణకు మణిహారంలా నిలుస్తుందని పేర్కొన్నారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అందరికీ న్యాయం జరుగుతుందని హామీ ఇచ్చారు.మల్కాజిగిరి పోలీసు కమిషనర్ సుమతి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కార్యక్రమం విజయవంతం అయ్యేలా పోలీసు శాఖ తరఫున పూర్తి భద్రతా ఏర్పాట్లు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ ఛైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఆర్డీఓ అనంత్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచశాంతి కోసం యువత ముందుకు రావాలి

హైదరాబాద్,మే 26: ప్రపంచ శాంతి కోసం యువత ముదుకు రావాలని ప్రముఖ సంఘసేవకులు లయన్ గోపిశెట్టి ప్రమోద్ పిలుపునిచ్చారు. హెచ్ డబ్ల్యుపిఎల్ హైదరాబాద్ బ్రాంచ్ మేనేజర్ ఎలిషా మతంగి ఆధ్వర్యంలో హైదరాబాద్ లో '13వ వార్షిక ప్రపంచ శాంతి ప్రకటన స్మారక సభ ఘనంగా నిర్వహించారు. నవభారత్ నిర్మాణ్ సంఘ్ ప్రతినిధి, హెచ్ఎబ్ల్యుపిఎల్ పీస్ అంబాసిడర్ రవికుమార్ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. ఈ సందర్భంగా శాంతి సందేశాలు, సర్టిఫికెట్లు పంపిణి చేశారు. యుద్ధాల నివారణ, ప్రపంచ శాంతి స్థాపన, మంచి సమాజ నిర్మాణం కోసం శాంతి సందేశాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్ళాలని ఆయన పిలుపునిచ్చారు.




ప్రపంచ శాంతి, మానవతా విలువలు, సమాజ సహకారం అవసరాన్ని ప్రతి ఒక్కరు గుర్తించి శాంతి స్థాపన కోసం ముందుకు రావాలని కోరారు.




కార్యక్రమంలో అమృత్ కుమార్ జైన్, గోపిశెట్టి ప్రమోద్, రోజా రాణి, సుమిత్ర మక్కపాటి, తుమ్మ జనార్ధన్, డాక్టర్ అనిత తదితరులు పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లా ప్రజలకు అదనపు కలెక్టర్ కిరణ్మయి విజ్ఞప్తి
## ఇండ్ల గణనకు పూర్తి సహకారం అందించాలి

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి మే 26:-
రంగారెడ్డి జిల్లా : భారత ప్రభుత్వం చేపడుతున్న జనగణన2027 కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న తొలి దశ ఇండ్ల జాబితా, ఇండ్ల గణన ప్రక్రియకు జిల్లా ప్రజలు పూర్తి సహకారం అందించాలని అదనపు కలెక్టర్ కిరణ్మయి కోరారు.
జనగణన ప్రక్రియను కేంద్ర ప్రభుత్వం రెండు దశల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా తొలి దశగా ఈ నెల 11వ తేదీ నుంచి జూన్ 9వ తేదీ వరకు ఇండ్ల గణన కార్యక్రమం కొనసాగుతుందని వివరించారు.ఇండ్ల గణన కోసం నియమితులైన ఎన్యుమరేటర్లు ఇంటింటికీ వచ్చి కుటుంబాలకు సంబంధించిన వివరాలు సేకరిస్తారని తెలిపారు. ప్రజలు అధికారులకు సరైన సమాచారం అందించి సహకరించాలని సూచించారు. అందించిన వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని స్పష్టం చేశారు. దేశ అభివృద్ధికి ఉపయోగపడే జనగణన ప్రక్రియలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా పాల్గొని అధికారులకు అవసరమైన వివరాలు అందించాలని కోరారు. ప్రజలు ఎలాంటి సందేహాలు లేకుండా గణన అధికారులతో సహకరించి జనగణన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.



## కడ్తాల్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ డా. తరుణ్ జోషి

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి మే 26:-
రంగారెడ్డి జిల్లా: ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ డాక్టర్ తరుణ్ జోషి కడ్తాల్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి అక్కడి పరిస్థితులను సమీక్షించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణను పరిశీలించిన కమిషనర్, విధుల్లో ఉన్న అధికారులు మరియు సిబ్బందితో మాట్లాడి స్టేషన్‌లో నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రజా ఫిర్యాదులను అత్యంత మర్యాదపూర్వకంగా స్వీకరించాలని సూచించారు. బాధితుల సమస్యలను శ్రద్ధగా విని, చట్టప్రకారం త్వరితగతిన పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ప్రజల్లో పోలీస్ వ్యవస్థపై విశ్వాసం పెరిగేలా ప్రతి ఫిర్యాదును బాధ్యతాయుతంగా తీసుకుని స్పందించాలని తెలిపారు.
అలాగే పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, ప్రజలతో



స్నేహపూర్వక పోలీసింగ్ నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. విధుల్లో నిర్లక్ష్యం లేకుండా సమయపాలనతో, క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని సిబ్బందికి తెలిపారు.
పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని కమిషనర్ పేర్కొన్నారు. పోలీస్ స్టేషన్‌కు



వచ్చే ప్రతి వ్యక్తిని గౌరవంగా చూడటం, వారి సమస్యలను సత్వరంగా పరిష్కరించడం పోలీస్ శాఖ యొక్క ప్రధాన బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం డీసీపీ కె. నారాయణరెడ్డి, మహేశ్వరం ఏసీపీ ఎస్. జానకి రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ విషయాన్ని కడ్తాల్ ఇన్‌స్పెక్టర్ వి. సైదిరెడ్డి తెలిపారు.

## బాల్యవివాహాలను అరికట్టాలి
## - జిల్లా అడిషనల్ కలెక్టర్ ఎన్. రవి,

బాల్యవివాహాలను అరికట్టాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ ఎన్. రవి అన్నారు.మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్లో బేటి బచావో బేటి పడావో కార్యక్రమంలో సమీక్షలో హనుమకొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ ఎన్. రవి తెలంగాణ అర్చక ఉద్యోగ జేఏసీ చైర్మన్ గంగు ఉపేందర్ శర్మ సంక్షేమ శాఖ ఎన్జీవో ఆఫీసర్ జ్ఞానేశ్వరి,ముస్లిం మత పెద్దలు క్రిస్టియన్ మత పెద్దలు హనుమకొండ జిల్లా పురోహితులు ధూప దీప నైవేద్య అర్చకులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ బాల్య వివాహాలను నిరోధం అభివృద్ధికి తోడ్పడుదాం సమాజంలోని బాల బాలికలు పూర్తిస్థాయిలో వారి హక్కులను అనుభవిస్తూ వారు బాల్యవివాహాల నుండి హింస మరియు వివిధ రకాలైన దాడులనుంది రక్షింపబడి వారు పాఠశాలల్లో చేరి ఉత్తమమైన విద్యా ద్వారా అభివృద్ధి చెంది భాగస్వామ్య పద్ధతిలో వారి జీవనానికి కలుగని విధంగా నిర్ణయాలు తీసుకుని స్థాయికి వారు ఎదగాలి. అయితే ఇంకా ప్రజల ఆలోచన రీతిలో సరైన మార్పు లేకపోవడం వలన సాంఘిక సామాజిక కట్టుబాట్ల వలన ఆడపిల్లల పై వివక్షత కారణం పేదరికం మరియు ఇతర ప్రభావిత కారణాల వలన బాల్యవివాహాలు జరుగుతున్నా. బాల్య వివాహాలు జరగడం వలన బాలికలు ఆరోగ్యం పోషణ శారీరకంగా మానసికంగా సామాజికంగా వారు తమ ప్రాథమిక హక్కులను కోల్పోయి భవిష్యత్తు తరాలను




కూడా సరిగ్గా ప్రసాదించలేరు మరియు లైంగిక శ్రమ దోపిడికి కొన్నిసార్లు అక్రమ రవాణాకు గురవుతారు. బాల్య వివాహాలను నిర్మూలించుటకు నిరోధించుటకు అన్ని శాఖలు సంస్థలు అన్ని వర్గాల ప్రజలు మరియు మత పెద్దలు కృషి అవసరమై ఉన్నది. బాల్య వివాహాలకు నిఖా నామ వ్రాయం! ధ్రువతో బాల్యం అనే హక్కును ప్రసాదిస్తాం! బాలికల శక్తిని ప్రపంచానికి అందిస్తాం!! 18 సంవత్సరాల లోపు బాలికలకు 21 సంవత్సరాలలోపు అబ్బాయిలకు వివాహం చేయడం నేరం బాల్య వివాహాల నిరోధిక చట్టం 2006 ప్రకారం రెండు సంవత్సరాలు జైలు శిక్ష ఒక లక్ష రూపాయల వరకు జరిమానా విధించబడును.. ఇంకా ఈ కార్యక్రమంలో 300 మంది పాల్గొన్నారు.. గంగు ఉపేందర్ శర్మ మాట్లాడుతూ పట్టణ ప్రాంతాల్లో డివిజన్ ప్రాంతాల్లో గ్రామ ప్రాంతాల్లో పురోహితులు డాక్రా మహిళలు అంగన్వాడీ టీచర్లు ర్యాలీలు నిర్వహించి ప్రజలను చైతన్యవంతం చేయాలని బాల్యవివాహాలు అరికట్టడానికి దేవాలయాల్లో గాని మసీదుల్లో గాని క్రిస్టియన్ సంస్థలలో గాని ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి సమాజాన్ని మేలుకొల్పాలని బాల్యవివాహాల వలన అనేక అనర్థాలు జరుగుతాయని అని పేర్కొంటూ కులాలకు అతీతంగా మతాలకతీతంగా ర్యాలీల ద్వారా చైతన్య పరచాలని అని విజ్ఞప్తి చేశారు..